GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం- డిసెంబర్ 30-2023 పేజీలు : 3



## అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తాం

- నారా చంద్రబాబు నాయుడు

**టీ మీడియా, డిసెంబర్ 29, తిరుపతి :**

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయమైన అంగన్వాడి సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కుప్పం పర్యటలో భాగంగా శుక్రవారం ఆయన అంగన్వాడి దీక్ష శిబిరం కి వచ్చి సంఘీభావం తెలియజేశారు. అంగన్వాడీలకు ఎప్పుడూ న్యాయం చేసిన ప్రభుత్వం టిడిపినే అన్నారు. 4,500 నుంచి 10000 రూపాయల వరకు జీతం పెంచిన ఘనత టిడిపికే దక్కుతుందని అన్నారు.. అంగన్వాడీలు వర్కర్లు చేస్తున్న సమ్మె న్యాయ సమ్మతమైంది అన్నారు.. జగన్‌ను చూసి అంగన్వాడి తల్లులు మోసపోయారని విమర్శించారు. మీరు చేస్తున్న పోరాటం న్యాయమైందని చెప్పారు. మీరు ఏదైతే కోరుకుంటున్నారో ఆ సమస్యలన్నీ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. అంగన్వాడి మహిళలు ఇచ్చిన విజ్ఞాపత్రాన్ని స్వీకరించారు..

# ఇండియా కూటమిలో ప్రధాని రేసులో మాయావతి

- మోడీని నిలువరించాలంటే మాయావతి తోనే సాధ్యం

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**

మాయావతి తో జతకడితే కూటమికి బలం చేకూరడంతో పాటు మోడీని నిలువరించి అవకాశం దేశ రాజకీయాల్లో 2024 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశంలో ఒక కొత్త చర్చకు దారితీసింది, అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిలో రెండు రాష్ట్రాలతో సరిపెట్టుకున్న బిజెపి పార్టీని అధికారం నుండి నిలవరించాలంటే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పోవాలన్న ఆలోచనకు పదని పెట్టారు ఇండియా కూటమినేతలు, అందు కారణం రాజస్థాన్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలు కావడమే, 2024 సాధారణ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని నిలవరించాలంటే శతవిధాల ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అందుకు కూటమినేతలందరూ బీఎస్పీ పార్టీతో జతకట్టాలని అభిప్రాయపడుతున్నారు. భారతదేశానికి అధికారానికి ఉత్తర ప్రదేశ్ గుండెకాయ లాంటిది, ఆ రాష్ట్రం నుండి సమాజ్వాది పార్టీని నేత అఖిలేష్ యాదవ్ కూటమిలో ఉన్న, మోడీని నిలువరించాలన్న బలం అందుకు సరిపోకపోవడమే కారణం అందుకే దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా బెహన్జి కుమారి మాయావతిపై ప్రధాని రైస్ లో నిలపాలన్న పెద్ద చర్చ దారితీసింది దాదాపు ఎన్నికల, మాయావతి మోడీ కంటే ఎక్కువ ప్రభావవంతురాలు దాదాపు ప్రతి ఎన్నికల సందర్భంగా బీఎస్పీ 'బెహన్జీ' పేరుతో ఓట్లు అడుగుతున్నప్పటికీ, ఈసారి అకస్మాత్తుగా 'ఎట్-మోడీ' క్యాప్‌లో బిఎస్పి అధినేత్రి మాయావతి చాలా ప్రత్యేకంగా మారింది. మోడీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఎవరి ముఖాన్ని అయినా నిలబెట్టాలంటే అది మాయావతి కావచ్చునని విపక్షాలకు చెందిన పలువురు పెద్ద నేతలు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది. మోడీకి వ్యతిరేకంగా మాయావతి ముఖాముఖిగా నిలబడతరనే చర్చకు దారితీసింది , ఎన్డీయేతర శిబిరంలో మాయావతి ప్రధానమంత్రి రేసులో అగ్రగామిగా పరిగణించబడుతోంది. బెహన్జి మాయావతితో కూడా ఇదే తనకు మంచి అవకాశంగా భావిస్తోంది, అందుకే ఆమె తన శక్తి మేరకు ఒక్కో అడుగు వేస్తోంది. రాహుల్ గాంధీతో విదేశీ మూలాన్ని ముడిపెట్టి వివాదం సృష్టించిన పార్టీ సీనియర్ నాయకుడు జర్కాష్ సింగ్‌ను పార్టీ నుండి బయటకు నెట్టడంలో ఆమె సమయం వృధా చేయలేదు. ఇవి ప్రాముఖ్యతకు కారణాలు దేశంలోని మొత్తం జనాభాలో నాలుగో వంతు జనాభా ఉన్న సమాజానికి మాయావతి ప్రాతినిధ్యం తో పాటు ఇతర ఓబిసి ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం అగ్రకులాలకు వహిస్తున్నారు. ప్రస్తుతం ఆమె దేశంలోనే అత్యున్నత దళిత నాయకురాలిగా నిలదొక్కుకున్నారని కాదనలేం. యూపీ మినహా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో వారికి గుర్తింపు సంక్షోభం లేదు, ఓటు బ్యాంకు పరంగానూ బలంగా ఉంది. దేశంలోని నాల్గవ వంతు మంది మాయావతి పేరు ప్రధానమంత్రిగా ఓటు వెయ్యాలనుకుంటున్నారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తులను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం ఇదే తొలిసారి కావటంతో దీనికి మద్దతు



లభిస్తుందని అంచనా వేయవచ్చు. అంతేకాకుండా, ఇతర అణగారిన వర్గాలు కూడా తమకు అనుకూలంగా ఏకం కావచ్చు. కఠినమైన నిర్ణయాలతో మరియు బలమైన రాజకీయ నాయకురాలిగా మాయావతి అంటే అందులో సందేహం లేదు. రాహుల్‌పై మోడీ ఎంత దూకుడుగా ప్రవర్తించగలరో, ఆ మేరకు మాయావతికి వ్యతిరేకంగా వెళ్లలేకపోవడం ప్రధాన కారణం. మోడీ దూకుడుగా వ్యవహరించడం లేదా మాయావతిని ఎగతాళి చేయడం దళిత సమాజానికి కోపం తెప్పించే ప్రమాదం ఉంది.

రెండవది, ఒకరి స్వంత ఇమేజ్ కలిగిన 80 సంవత్సరాల మహిళ ను లేదా 'చిన్న చూపు చూస్తే- దళితులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలు బిజెపి పార్టీకి ప్రమాదం మారే అవకాశం ఉంటుంది. ౖ మాయావతి గరిష్టంగా 80 లోక్‌సభ స్థానాలను కలిగి ఉన్న యుపి నుండి వచ్చారు. రెండో స్థానంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా దాదాపు సగం సీట్లు మాత్రమే ఉన్నాయి. ఎస్పీతో పాటు బీఎస్పీ కూడా రాష్ట్రంలో సగం సీట్లు గెలిస్తే ఇతర రాష్ట్రాల నేతల కంటే మాయావతి ముందంజలో ఉంటుందని భావిస్తున్నారు. మాయావతి పేరు మీద అఖిలేష్ యాదవ్ మద్దతు ప్రకటిస్తే, దీనికి బదులుగా, అతను స్వయంగా యుపిలో కూటమికి సిఎం అభ్యర్థి కావాలని కోరుకుంటాడు, మరోవైపు కాంగ్రెస్ అంటే ఇష్టపడని ప్రాంతీయ పార్టీలన్నీ మద్దతు ఇస్తున్నాయి.

## బీజేపీ వాళ్లేనా..
## నేనూ హిందువునే

- కర్నాటక సీఎం

**టీ మీడియా, డిసెంబర్ 29, బెంగుళూరు:**

హిందుత్వ ఐడియాలజీ గురించి కర్నాటక సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. హిందుత్వ సిద్ధాంతం వేరు, హిందూ ధర్మం వేరు అని ఆయన అన్నారు. బెంగుళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హిందువుల ఓట్లను గెలిచేందుకు హిందుత్వ ఐడియాలజీ రాజకీయం చేశారన్నారు. సాఫ్ట్ హిందుత్వ, హార్డ్ హిందుత్వ అంటూ ఏమీ లేవన్నారు. హిందుత్వ అంటే హిందుత్వమే అని, నేను కూడా హిందువునే అని, హిందుత్వ వేరు, హిందూ మతం వేరు అని సీఎం సిద్దూ అన్నారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, కేవలం బీజేపీ వాళ్లు మాత్రమే రామున్ని పూజిస్తారా, మేం రామ మందిరాలను నిర్మించలేదా, రామ కీర్తనలను మేం పాడలేదా అని ఆయన ప్రశ్నించారు. డిసెంబర్ చివరి వారంలో కర్నాటక ప్రజలు భజనలు పాడుతుంటారని, మా గ్రామంలో జరిగే ఆ భజనల్లో పాల్గొనేవాడినని, ఈ సంప్రదాయం అన్ని గ్రామాల్లో ఉండేదని, కేవలం బీజేపీ వాళ్లు మాత్రమే హిందువులా, మేం హిందువులం కాదా అని సీఎం సిద్దూ ప్రశ్నించారు.




# లోక్ సభ ఎన్నికలకు గులాబీ పార్టీ సన్నద్ధం

- తెలంగాణ భవన్ వేదికగా సమావేశాలు

**టీ మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్:**

పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో సమాయత్తమవుతుంది. ఇందులో భాగంగా జనవరి 3 నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహించనున్నది. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కే కేశవరావు, మాజీ స్పీకర్ ంమధుసూధనాచారి, మాజీ మంత్రులు హరీష్ రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితర ముఖ్యనాయకులు ఈ సమావేశాలను నిర్వహించనున్నారు. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. జనవరి 3 నుంచి 12 వరకు తెలంగాణ భవన్?లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు కొనసాగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో.. మధ్యలో మూడురోజుల విరామమిచ్చి, అ తరువాత మిగిలిన నియోజకవర్గాల సన్నాహక సమావేశాలను కొనసాగించనున్నారు.



**పార్లమెంట్ నియోజకవర్గాలు.. సమావేశాల తేదీలు**

3న ఆదిలాబాద్. 4న కరీంనగర్. 5న చేవెళ్ల, 6న పెద్దపల్లి, 7న నిజామాబాద్, 8న జహీరాబాద్, 9న ఖమ్మం, 10న వరంగల్, 11న మహబూబాబాద్, 12న భువనగిరి, సంక్రాంతి తరువాత.. 16న నల్గొండ, 17న నాగర్ కర్నూలు, 18నమహబూబ్ నగర్. 19న మెదక్. 20న మల్కాజ్ గిరి. 21 సికింద్రాబాద్, హైదరాబాద్.

**వీరందరికీ ఆహ్వానం..**

ఈ సమావేశాలకు ఆయా పార్లమెంట్ పరిధిలోని ముఖ్యులందరినీ ఆహ్వానించనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీలు, పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, నగర మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇంచార్జీలు, జిల్లాపార్టీ అధ్యక్షులతో పాటు ముఖ్యనేతలు సమావేశాలకు హాజరవుతారు.

**ఈ స్థానాలపై ప్రత్యేక దృష్టి..**

తెలంగాణ భవన్ లో జరిగే ఈ సమావేశాల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. మీటింగ్ కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో.. వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ఈ సమీక్షల అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహించేందుకు కూడా పార్టీ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

## వృద్ధాప్య పింఛన్ వయస్సును
# పదేళ్లకు తగ్గించిన జార్కండ్

**టీ మీడియా, డిసెంబర్ 29, రాంచీ :**

వృద్ధాప్య పింఛన్ వయస్సును పదేళ్లకు తగ్గిస్తున్నట్లు జార?ండ్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటయ్యి నాలుగేళ్లు అయిన సందర్భంగా శుక్రవారం రాంచీలోని మొరదబడి మైదానంలో జరిగిన ఓ కార్యక్రమంలో జార?ండ్ ముక్తి మోర్చా చీఫ్, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ రెండు కీలక ప్రకటనలు చేశారు. దళితులు, గిరిజనులకు వృద్ధాప్య పింఛను అర్హత వయస్సును 60 నుండి 50 ఏళ్లకు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో స్థాపించే కంపెనీలలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకు రిజర్వ్ చేయబడతాయని అన్నారు. ర?ండ్ దేశంలోనే అత్యంత పేద దేశమని, కొవిడ్ సంక్షోభంతో ఇప్పటికి పోరాడుతున్నామని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి గందరగోళం లేదని సోరెన్ పేర్కొన్నారు. జార?ండ్ వంటి పేద రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరా చేశాయని అన్నారు. మహమ్మారి సమయంలో పేద కార్మికులు రక్షించబడ్డారని, అయితే ఇద్దరు మంత్రులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. 2000లో రాష్ట్రం ఏర్పటినప్పటి నుండి కేవలం 16 లక్షల మంది మాత్రమే పింఛను ప్రయోజనాలను పొందారని, అయితే తన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం 36 లక్షల మందికి పింఛను అందించిందని పేర్కొన్నారు. కాగా, అధికార కూటమిలో కాంగ్రెస్ కూడా భాగంగా ఉంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో గత బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం అన్నింటినీ నాశనం చేసిందని, ఆ సర్కారు హయంలో రైతులు మరణించారని అన్నారు. తన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కఅతజ్ఞతలు తెలిపిన ఆయన జార?ండ్‌ను ఢిల్లీ లేదా రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి కాకుండా గ్రామాల నుండి పరిపాలిస్తామని అన్నారు. రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వంలో కాంగ్రెస్ కూడా భాగమేనన్నారు. స్థానికులకు ఉద్యోగాల వాగ్దానాల రూపురేఖలు ఇంకా స్పష్టంగా తెలియనప్పటికీ, పంజాబ్, హర్యానా హైకోర్టు గత నెలలో హర్యానాలో ఇదే విధమైన చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ కొట్టివేసింది. ఈ చట్టం వెనుక ఉన్న నేల పుత్రులు అనే భావన యజమానుల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషనర్లు వాదించారు.





## నూతనంగా రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ నియామకం

- శృతి ఓజా ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ గా నూతనంగా నియమితులైన శృతి ఓజాని శుక్రవారం శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు మరొకసారి పెంచి విద్యార్థులు తమ విలువైన సంవత్సరాన్ని కోల్పోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపక బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

## రామ్ గోపాల్ వర్మపై చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమిషన్ కు బర్రెలక్క

- వ్యూహం' సినిమా ఆడియో ఫంక్షన్ లో అనుచిత వ్యాఖ్యలు

**టి మీడియా, డిసెంబర్ 29, హైద్రాబాద్ :**



ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బర్రెలక్క (శిరీష) రాష్ట్ర మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అసలేం జరిగిందంటే... ఊరు పేరు లేని బర్రెలక్క ఫేమస్ అయిందని వర్మ తనదైన శైలిలో కామెంట్ చేశారు. ఈ వ్యాఖ్యలను బర్రెలక్క సీరియస్ గా తీసుకున్నారు. వర్మ వ్యాఖ్యలపై ఆమె తరపు న్యాయవాది రాజేశ్ కుమార్ తెలంగాణ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈనెల 24న 'వ్యూహం' సినిమా ఆడియో ఫంక్షన్ లో బర్రెలక్కపై వర్మ అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'బర్రెలక్క బర్రెలు కాస్తుంది. బర్రెలు ఆమె మాటలు వింటాయి. అందుకే ఆమెను బర్రెలక్క అంటారు' అంటూ వర్మ కించపరిచే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆమె మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. వర్మపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు, టీడీపీ అధినేత చంద్రబాబుకు వ్యతిరేకంగా వర్మ తెరకెక్కించిన 'వ్యూహం' సినిమా ఈరోజు విడుదల కావాల్సి ఉంది. అయితే, సినిమాను ఈరోజు విడుదల చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ సర్టిఫికెట్ ను జనవరి 11 వరకు సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపింది.

## కార్లను మార్చినట్టు..భార్యలను మారుస్తున్నాడు

- పవన్ కళ్యాణ్‌పై ఏపీ సీఎం జగన్ సెటైర్లు

**టీ మీడియా, డిసెంబర్ 29,భీమవరం :**

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై ఏపీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. భీమవరంలో నిర్వహించిన విద్యాదీవెన నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జగన్.. త్యాగాల త్యాగరాజు, మ్యారేజి స్టార్ అంటూ పవన్ కళ్యాణ్‌పై విరుచుకుపడ్డారు. దత్తపుత్రుడి శాశ్వత నివాసం పక్క రాష్ట్రంలో ఉందని.. అతను నాన్ లోకల్ అని జగన్ అన్నారు. పక్క రాష్ట్రంలో ఉంటూ.. పక్కవాడు సీఎం కావాలని ఏకంగా పార్టీ పెట్టినవాడు దేశ చరిత్రలో ఈయన తప్ప ఎవరూ ఉండరని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే చాలు.. అవే తనకు వందల కోట్లతో సమానమని.. బాబు కోసమే తన జీవితం అని.. అందుకు అంగీకరించని వాళ్లు తన పార్టీలో ఉండకూడదని.. ఈ విషయంలో వేరే అభిప్రాయం కూడా ఉండదని.. నచ్చని వాళ్లు తన పార్టీ నుంచి వెళ్లిపోవచ్చని ఉపన్యాసాలు ఇచ్చే వారిని ఎవర్నీ చూసి ఉండమని అన్నారు. ఈ దత్తపుత్రుడికి.. ఆ బాబు పొత్తులో ఎన్ని సీట్లు ఇచ్చినా ఓకే.. ఏ సీటు ఇవ్వకపోయినా ఓకే అని అన్నారు. చిత్తం ప్రభూ అనే త్యాగాల త్యాగరాజును ఇప్పుడే.. దత్తపుత్రిడిలో మాత్రమే చూస్తున్నామని సెటైర్ వేశారు.. ఎవరైనా ప్రజల కోసం త్యాగాలు చేసే వారిని చూశామని.. కానీ.. ఏకంగా ప్యాకేజీల కోసం త్యాగం చేసేవాడిని మాత్రం ఎప్పుడూ చూసి ఉండమని అన్నారు. ప్యాకేజీ కోసం తన వారిని త్యాగాలు చేసే త్యాగాల త్యాగరాజును మాత్రం ఇప్పుడే చూస్తున్నామని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ మ్యారేజి లైఫ్‌పై కూడా జగన్ విమర్శలు గుప్పించారు. పవన్ కళ్యాణ్‌ను మ్యారేజి స్టార్ అంటూ విమర్శించారు. రియల్ లైఫ్‌లో ఈ పెద్ద మనిషి.. ఏ భార్యతోనూ ముచ్చటగా కనీసం మూడు నాలుగు సంవత్సరాలు అయినా కాపురం చేయలేదని అన్నారు. ఈ మ్యారేజి స్టార్.. ఆడవాళ్లను కేవలం ఆటవస్తువులుగా మాత్రమే చూస్తున్నారని విమర్శించారు. పెళ్లి అనే పవిత్ర వ్యవస్థను మంటగలుపుతూ.. నాలుగేండ్లకు ఒకసారి పెండ్లి చేసుకోవడం.. మళ్లీ విడాకులు ఇచ్చేసేయడం.. కార్లను మార్చినట్టుగా భార్యలను మారుస్తున్నాడని అన్నారు. తనకు అయితే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని.. మనకు చెల్లెళ్లు ఉన్నారని.. మన ఇండ్లలో ఆడబిడ్డలు ఉన్నారని అన్నారు. ఇలాంటి వాళ్లు నాయకులు, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు అయితే.. ఇలాంటివాళ్లను ఇన్‌స్పిరేషన్‌గా తీసుకొని.. ప్రతి ఒక్కరూ నాలుగేండ్లకు ఒకసారి.. మూడేండ్లకు ఒకసారి ఇదే మాదిరిగా చేయడం మొదలు పెడితే మన ఆడబిడ్డల పరిస్థితేంటి? అని ప్రశ్నించారు. ఇలాంటి వాడికి కనీసం ఓటు వేయడం కూడా ధర్మమేనా అని ఆలోచన చేయాలని సూచించారు. ఏ భార్యతోనూ కనీసం మూడు నాలుగేండ్లు కాపురం చేయలేదు కానీ.. పొలిటికల్ లైఫ్‌లో మాత్రం.. చంద్రబాబుతో తన వివాహబంధం కనీసం పది, 15 సంవత్సరాలు అయినా ఉండాల్సిందేనని.. ఏకంగా తన కేడర్‌కు చెబుతున్నాడని అన్నారు.



### బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ అవార్డ్స్ ప్రదానోత్సవం

**టీ మీడియా, డిసెంబర్ 29, గోదావరిఖని :**

గత 25 సంవత్సరాలుగా కళా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వహణలో,దేవ కళా బృందం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు అకాడెమీ వ్యవస్థాపకులు తుమ్మల విజయ్, గ్రాండ్ మాస్టర్ పులిపాక దేవ, నిర్వాహకులు వీర్ల ప్రశాంత్,కంక సునీల్ ఒక ప్రకటనలు తెలిపారు.విద్య, వైద్యం,సామాజిక సేవ,కళా,సాహిత్య, తదితర రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి విద్యారత్న, వైద్యరత్న,సేవారత్న, కళారత్న,సాహిత్య రత్నలాంటి అవార్డులతో ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు.తమ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారు తమ సేవలకు సంబంధించిన పేపర్ క్లిప్స్,ఫోటోలు, బయోడేటాను జనవరి 5లోగా పులిపాక దేవేందర్, ఇంటి నెంబర్: 18-3-85/2/3/1, మార్కండేయ కాలనీ, గణేష్ నగర్ బోర్డు దగ్గర, గోదావరిఖని-505 209కి పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు.. 9177709591, 9866426371 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య

**టి మీడియా, డిసెంబర్ 29,అనకాపల్లి :**




ఆర్థిక బాధలు తాళలేక..ఒకే కుటుంబానికి చెందిన ఐదు గురు ఆత్మహత్యకు పాల్పడి న ఘటన అర్ధరాత్రి అనకా పల్లిలో చోటుచేసుకుంది.. ఆర్థ రాత్రి ఓ అపార్ట్మెంట్లో పురుగుల మందు తాగి భర్త భార్యతో సహా ఇద్దరు పిల్లలు మృతి చెందా రు.మరో 9 ఏళ్ల పాప కుసుమ ప్రియ ఎన్టీఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందు తుంది.చికిత్స పొందుతున్న కుసుమ ప్రియా పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే కొడవలి రామకృష్ణ తన భార్య మాధవి దేవి వారి పిల్లలు వేద వైష్ణవి,జాన్వి లక్ష్మి,,కుసుమ ప్రియ తో కలిసి గత కొంత కాలంగా స్థానిక ఫుడ్ పేట,ఫైర్ స్టేషన్ పక్కనలక్ష్మీ పరదేశి అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నట్లుగా అపార్ట్మెంట్ వాసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ దాడి మోహన్ రావు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేప ట్టారు.గుంటూరు తెనాలికి చెందిన రామకృష్ణ కుటుం బం రాత్రి అన్నంలో పురుగు ల మందు కలుపు కొని మృతిచెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ విషయాన్ని మంగళ గిరిలో ఉంటున్న రామకృష్ణ బంధువులకి సీఐ సమాచా రం చేరవేశారు.మృతు లు భర్త కొడవలి రామకృష్ణ, భార్య మాధవి దేవి,పిల్లలు వేద వైష్ణవి,జాన్వి లక్ష్మి,గా పోలీసులు గుర్తించారు..

## కార్మికుల ఎన్నికలకు, రాజకీయాలకు
# సంబంధం లేదు

- సీపీఐ నారాయణ

**టీ మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్:**

సింగరేణి ఎన్నికల తర్వాత రాజకీయంగా కాంగ్రెస్, సీపీఐ మధ్య తగువు వచ్చిందని.. ఈ రెండు పార్టీలు విడిపోతాయని కొందరు ప్రచారం చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మండిపడ్డారు. కార్మికుల ఎన్నికలకు, రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దుష్ట సంప్రదాయానికి తెరలేపిందన్నారు. ఎన్నికల వేళ కార్మికులను ప్రలోభాలకు గురిచేశారని మండిపడ్డారు. సింగరేణి ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంధ సంఘాన్ని ఓడించామన్నారు. ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.



## వార్షిక నివేదికను విడుదల చేసిన డీజీపీ రవి గుప్తా

**టీ మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్:**




తెలంగాణా డీజీపీ రవి గుప్తా శుక్రవారం ఉదయం వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, పోలీసులు, మీడియా సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు పూర్తి చేశామన్నారు. గత ఏడాదితో పోలిస్తే 8.97 శాతం రాష్ట్ర వ్యాప్తంగా క్రైమ్ రేట్ పెరిగిందని, ఈ ఏడాది 2,13,121 కేసులు నమోదు చేశామన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ క్రైమ్ నేరాలు 17. 59 శాతం పెరిగాయన్నారు. ఈ ఏడాది జీరో ఎఫ్ఐఆర్‌లు 1108 నమోదు చేశామని, ఐపీసీ సెక్షన్ కింద 1,38,312 కేసులు నమోదు చేసినట్లు డీజీపీ రవి గుప్తా వెల్లడించారు. 73 రేప్ కేసుల్లో 84 మందికి జీవిత ఖైదీ శిక్షలు పడ్డాయని, ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1,360 డ్రగ్ కేసులు ఎన్డీపీఎస్ కింద నమోదు చేశామని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 15.6 శాతం డ్రగ్స్ కేసులు పెరిగాయన్నారు. 2,52,60 కేజీల గంజాయి, 1240 గంజాయి మొక్కలను సీజ్ చేసి.. 2583 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కేసులు 1877 నమోదు చేశామని, డ్రగ్స్‌పై తెలంగాణ పోలీస్ కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ ఆదేశాలతో డ్రగ్స్ పటిష్ట నిఘా కొనసాగుతోందని డీజీపీ స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటి నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేశామని, 59 డ్రగ్స్ కేసుల్లో 182 మందిని అరెస్ట్ చేశామని డీజీపీ రవిగుప్తా తెలిపారు. 175 మంది రిపీటెడ్ డ్రగ్ ఫెడ్లర్స్‌పై పిడి యాక్ట్ నమోదు చేశామని, 12 మంది ఫారెన్ అఫెండర్స్‌ను అరెస్ట్ చేశామని, 536 మంది డ్రగ్స్ కంజూమర్స్‌కు కౌన్సెలింగ్ ఇచ్చామని డీజీపీ తెలిపారు.



## క్రీడలు మానసిక దృఢత్వానికి, ఉల్లాసానికి దోహదపడతాయి

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు మానసిక దృఢత్వానికి, ఉల్లాసానికి దోహదపడతాయని వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర వాలిబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఇందులో నాలుగు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాసేపు వాలీబాల్ ఆట ఆడి యువకుల్లో ఉత్సాహం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 లింగన్న, పంచాయతీ కార్యదర్శులు, ఇర్ఫాన్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రమేష్,సచివాలయ సిబ్బంది, వెంకటేశ్వర్లు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న అంగన్వాడి కార్యకర్తల నిరవధిక సమ్మె

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**

మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 18 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి కనీసం చలనం లేదన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే సమస్యల పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని, తమ న్యాయమైన కోరికలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి, మహేశ్వరి, పుష్పకళ, లక్ష్మి, ఖైరున్ , కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో 21 వ వార్డు నందిమల్ల గడ్డకు చెందిన గోకం చిన్న బాలయ్య శుక్రవారం మరణించడం జరిగింది. వార్డు కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా మరణించిన కుటుంబానికి దహన సంస్కారాలకు 5000 /- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, వనపర్తి పట్టణ ఓబీసీ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, బాలస్వామి, బాలకృష్ణ, యాది, బుడ్డన్నా, ఆదిత్య, శశాంక్, సూరి అందరు కలిసి మరణించిన గోకం చిన్న బాలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.



## ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి


**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**

కొల్లాపూర్ పట్టణంలోని 8 వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి 6 గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించిన కౌన్సిలర్ లక్ష్మి యాదవ్ . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని కౌన్సిలర్ శ్రీ లక్ష్మి వేణుగోపాల్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు ఆజాం బాబా అన్నారు. నివారం మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సంబంధిత అధికారులతో కలిసి వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ యాదవ్ కురుమయ్య నాయుడు పరుశురాముడు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క మధు, బద్దుల లింగస్వామి,ఆజాం బాబా,తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా విరాహత్ అలీ

- శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే జిల్లా నాయకులు

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**




తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు కే.విరాహత్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న విరాహత్ అలీ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, యూనియన్ సభ్యుల మద్దతుతో శుక్రవారం నాడు రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీంద్ర శేషు, సహాయ ఎన్నికల అధికారి మల్లయ్యలకు నామినేషన్ సమర్పించారు. అయితే నామినేషన్లకు డిసెంబర్ 29 చివరి రోజు కావడం, ఒకే ఒక నామినేషన్ అందడంతో విరాహత్ అలీ ఎన్నిక ఏకగ్రీవమైంది. నామినేషన్ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఆం.ప్ర.ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విరహత్ అలీకి టియుడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్ నేతృత్వంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీయూడబ్ల్యూజే ( ఐజేయు) జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ సలహాదారు దేవులపల్లి అమర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కె. ప్రశాంత్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు పార్థరెడ్డి, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రాజు, వార్త స్టాఫ్ రిపోర్టర్ రాము, రాజేందర్, వి6 తేజ వర్ధన్, ఎన్టీవి అంజి పాల్గొన్నారు.

## జెడి(యు) అధ్యక్షుడిగా నితీష్ కుమార్

**టీ మీడియా, డిసెంబర్ 29, న్యూఢిల్లీ :**



జేడీ(యూ) చీఫ్ పదవికి లలన్ సింగ్ శుక్రవారం రాజీనామా చేశారు. పట్నాలో జరిగిన పార్టీ సమావేశాల్లో ఆయన జేడీయూ జాతీయ అధ్యక్షుడిగా వైదొలిగారు. ఇక జేడీ(యూ) చీఫ్‌గా బిహార్ సీఎం నితీష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జేడీయూలో ముసలం పుట్టింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్ తన పదవికి రాజీనామా చేయడం జేడీ(యూ) వర్గాల్లో కలకలం రేపింది. సీఎం నితీశ్ వైఖరి నచ్చకనే లలన్‌సింగ్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతున్నట్టు గత కొంతకాలంగా ప్రచారం సాగినా ఇవి వదంతులేని లలన్ సింగ్ తోసిపుచ్చారు. ఇక ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు నితీశ్ సన్నిహితం కావడం, బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో దోస్తీ కారణంగా లలన్‌సింగ్ అసంతృప్తితో ఉన్నట్టు చెబుతున్నారు. లలన్‌సింగ్ రాజీనామా చేశాక ఆ బాధ్యతలను నితీశ్‌కుమార్ స్వీకరించారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే నితీశ్, లలన్‌సింగ్ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, బీజేపీనే వదంతులు సృష్టిస్తున్నదని పార్టీ అధికార ప్రతినిధి రాజీవ్ రంజన్ ప్రసాద్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా

## షర్మిల వచ్చినా వైసిపికి నష్టం లేదు

- మంత్రి బొత్స సత్యనారాయణ

**టీ మీడియా, డిసెంబర్ 29, విజయనగరం:**




అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం జీతాలు పెంచిన ప్రతిసారీ తామూ పెంచుతామని చెప్పలేదని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1000 పెంచుతామని హామీ ఇచ్చామని.. ఆ మేరకు మొదటి ఏడాది రూ.11వేలు చేసినట్లు చెప్పారు. ఇప్పుడు కూడా అంగన్వాడీల పది డిమాండ్లు అంగీకరించామని.. అయితే, ఎన్నికలకు వెళు ్తన్నామని.. సమయం లేని కారణంగా అర్థం చేసుకోవాలని కోరినట్లు చెప్పారు. విజయనగరంలో మంత్రి మాట్లాడారు. వైసిపి హామీల అమలుపై టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల మార్పులు, చేర్పులు సహజమన్నారు. స్థానిక పరిణామాలు, పరిస్థితులు, సమీకరణాలను దఅష్టిలో పెట్టుకొని ఏ రాజకీయ పార్టీ అయినా మార్పులు చేయడం సహజంగా జరిగేదేనన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా షర్మిల వచ్చినా వైసిపికి ఎలాంటి నష్టం లేదన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌పై చర్చలు జరుగుతున్నాయని.. రెండు మూడు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. విజయనగరం ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేల పనితీరు బాగుందని మార్పు ఉండబోదనే నమ్మకాన్ని బత్స వ్యక్తం చేశారు.

## 100రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

- ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**టీ మీడియా, డిసెంబర్ 29, జన్నారం:**




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో తప్పక అమలు చేస్తామని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని ఇటువంటి పిచ్చి పనులు మానుకోవాలని హెచ్చరించారు. బిడ్డ పుట్టగానే నడవలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 రోజు మాత్రమే అయిందని మాట ఇచ్చిన ప్రకారం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేశామని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. అప్పుల కుప్పగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా మార్చడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. వందల ఎకరాలు ఉన్న దొరలకు రైతుబంధు ఇవ్వకూడదని ముఖ్య ఉద్దేశంతో నిజమైన రైతులకు, అర్హులైన వారికి అందజేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కావున అర్హులైన వారికి తప్పకుండా పథకాలు వర్తిస్తాయని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. నేను పాలకుడిగా రాలేదని మీకు సేవకుడిగా వచ్చానని అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీపీ మాదాడి సరోజన, పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, మోహన్ రెడ్డి, సుధాకర్ నాయక్ ,దాముక కరుణాకర్, పసివుల్లా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, సోహెల్, హేమంత్ చారి, మంద రాజేష్,ముజ్జు,రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ

- ఎవరు కూడా ఆందోళన చెందొద్దు
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేరు
- ఎద్దుల విజయవర్దన్ రెడ్డి


**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం మండల అధికార యంత్రాంగం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది,మిగిలిన ఐదు పథకాలను దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం గురించి ఎవరు ఆందోళన చెందుద్దని ఇది ఒక నిరంతర ప్రక్రియని ప్రజలకు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అని ఉద్దేశాన్ని తీసుకొస్తుందని భరోసా నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లక్ష్మి, గ్రామ సర్పంచ్ బసవరాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సహదేవుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, సత్య రెడ్డి,కాశన్న శేఖర్ రెడ్డి,బీకుమియ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6 వరకు స్టాఫ్‌నర్స్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

**టి మీడియా,డిసెంబర్ 29,హైదరాబాద్:**



స్టాఫ్‌నర్స్ ఉద్యోగాల నియామకానికి ఈ నెల 30 నుంచి వచ్చే నెల 6 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఎంహెచ్ఎస్ఆర్బీ తెలిపింది. హైదరాబాద్ బండ్లగూడ లోని ఎక్సైజ్ అకాడమీ ప్రాంగణంలో ఈ వెరిఫికేషన్ కొనసాగనున్నదని వెల్లడిం చింది. ఇందుకు తగిన ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నది. 1.25 పద్ధతిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తామని స్పష్టంచేసింది. ఈ మేరకు ప్రొవిజినల్ లిస్టును విడుద ల చేశామని, అభ్యర్థులకు సమాచారం కూడా ఇచ్చామని తెలిపింది. అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాకపోయినా, కావాల్సిన పత్రాల్లో ఏవైనా సమర్పించకపోయినా వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తామని స్పష్టంచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,204 స్టాఫ్‌నర్స్ పోస్టులకు ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్ జారీ చేసింది. వైద్యారోగ్య శాఖ మంత్రి దా మోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మరో 1,890 పోస్టులను ప్రభుత్వం జత చేసింది. దీంతో మొత్తం పోస్టులు 7,094కు పెరిగాయి. ఈ నెల 18న ఫలితాలు విడుదల చేసింది

## బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిక

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో దాదాపు 35 సంవత్సరాలుగా బీజేపీ పార్టీకి అంకిత భావంతో పనిచేసి అంచలంచలుగా ఎదిగి రాష్ట్రస్థాయి బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా, రెండు పర్యాయాలుగా మున్సిపాలిటీ ఉపధ్యక్షులుగా పనిచేసిన బి.కృష్ణ వారి సతీమణి బి.రమాదేవి రెండు పర్యాయాలుగా 2వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ గా బొడ్డుపల్లి పరశురాం జిల్లా బిజెపి కార్యదర్శి 4వ వార్డ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి పద్మమ్మ శుక్రవారం గాంధీభవన్లో టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు టి కుమార్ రావు మాజీ మంత్రి సమక్షంలో టిపిసిసి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, దాసరాజుల భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుల వృత్తికి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలి

- స్వతంత్ర అభ్యర్థి దయానంద్

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**



నూతన ప్రభుత్వంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యను పరిష్కారి%శీ%చాలని స్వతంత్ర అభ్యర్థి దయానంద్ తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రైవేట్ ఉపాధ్యాయుల జీవితాలు మారడం లేదు. ప్రైవేట్ ఉపాధ్యాయులను ప్రభుత్వాలు ఓట్లకు మాత్రమే వాడుకుంటున్నారు కాని వారు తరగతి గదికి పరిమితం అవుతున్నారు. చాలిచాలని జీతాలతో భావి భారత భవిష్యత్ ని సమాజానికి అందిస్తూ కుటుంబాలను నెట్టు కొస్తున్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులను మంజూరు చేయ్యాలి. ప్రైవేట్ ఉపాధ్యాయులకు 12 నెలలతో కూడిన జీత భత్యాలు ఇవ్వాలి. సంక్షేమం బోర్డు లను సంక్షేమ భవనం ఏర్పాటు చెయ్యాలి. ప్రైవేటు టీచర్లకు హెల్త్ కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ఈ.ఎస్ఐ ఈ.పీ.ఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. ప్రమాదశాతం ఉపాధ్యాయులు మరణిస్తే వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలి పై సమస్యల దిశగా ప్రభుత్వం దృష్టిసాగించాలని కోరారు.




## పదేళ్ల నిర్లక్ష్యమే సమస్యలకు కారణం

- ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**టీ మీడీయా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**

గత పదేళ్ల బీఅర్ఎస్ పాలనలో అభివృద్ధి కేవలం మాటల్లోనే ఉందని క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఖిల్లా ఘనపురం మండలం సల్కెలాపురం, అప్పారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ల బీఅర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఎక్కడ ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో చేపట్టిన ప్రజా పాలన , దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు వెళ్ళువెత్తుతున్నాయని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో గ్రామ గ్రామాన అభివృద్ధి సాధిస్తే ప్రజాపాలనలో వేలాది దరఖాస్తులు ఎందుకు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. మాయ మాటలతోనే పదేళ్ల కాలం గడిపారని అభివృద్ధి పేరుతో అందిన కాడికి దోచుకుని ప్రజాధనాన్ని సొమ్ము చేసుకున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించు కోలేదన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. దరఖాస్తులు ఇచ్చేందుకు కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సల్కెలాపురం సర్పంచ్ గిరమ్మ ఎంపీటీసీ మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రదీప్ రెడ్డి, నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి నరసింహారెడ్డి బాలరాజు యాదవ్ దుర్గయ్య తిరుపతిరెడ్డి గోవిందరెడ్డి, శేఖర్ రెడ్డి మల్లేష్, కురుమూర్తి, అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కృష్ణవేణి, ఎంపిటిసి మల్లేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాడిదకు వినతి పత్రం అందజేసి అంగన్వాడిల నిరసన

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**



మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె 18 రోజులకు చేరుకుంది. శుక్రవారం గాడిదకు వినతి పత్రం అందజేసి అంగన్వాడి కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 రోజులుగా రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి కనీసం చలనం లేదన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే సమస్యల పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని, తమ న్యాయమైన కోరికలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి, మహేశ్వరి, పుష్పకళ, లక్ష్మి, ఖైరున్ , కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహితంగా నల్లమల అడవి ప్రాంతం

- ప్లాస్టిక్ తో వన్యప్రాణులకు హాని
- నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 2000 జరిమానా
- చలమరెంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఈశ్వరయ్య

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**



జనవరి ఒకటవ తేదీ నుంచి నల్లమల అడవి ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువులను అనుమతించడం లేదని చలమరెంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఈశ్వరయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్‌కుమార్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు పరిధిలోని చలమ రేంజ్ లో గల ప్రముఖ క్షేత్రాలైన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, ఉల్లేడ మల్లేశ్వర స్వామి దేవాలయాలకు వచ్చే భక్తులకు ప్రయాణికులకు, గ్రామాల ప్రజలకు తెలియజేయడమేమనగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాసులు, మరియు ఇతర ప్లాస్టిక్ పదార్థాలను వినియోగంను కేంద్ర ప్రభుత్వం సూచనలు నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు ఎకో సెన్సిటివ్ జోన్ నోటిఫికేషన్ 2021 ప్రకారం పూర్తిగా నిషేధించి, ప్లాస్టిక్ ఫ్రీజోన్ గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. సదరు నిబంధనలు ఉల్లంఘిస్తే, అపరాధ రుసుము కింద రూ.2000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణకై తమ వంతు బాధ్యతగా వ్యవహరిస్తూ, వన్యప్రాణులు ప్లాస్టిక్ వస్తువులు తిని అనారోగ్యం పాలై మృతి చెందకుండా, భూ కాలుష్యాన్ని తగ్గించి, అటవీ మరియు సంరక్షణలో తమ వంతు పాత్ర పోషించగలరని కోరారు.

## నిరుపేద కుటుంబానికి సహాయంగా నిలిచిన బాల్క ఫౌండేషన్

**టీ మీడియా, డిసెంబర్ 29, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని పదోవ వార్డులో నివాసం వుండే ఈర్ల బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్కెపి పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని చెప్పి,దశదిన కార్యక్రమానికి బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను వార్డు కౌన్సిలర్ పనస రాజు చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ వేనంక శ్రీనివాస్,రాజశేఖర్,మెరుగు సతీష్,బండ్ల శ్రీను,కంది క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సదయ్య గౌడ్

**టీ మీడియా, డిసెంబర్ 29, పెద్దపెల్లి :**



పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలో రాయణవేన శంకరమ్మ గత ఆరు రోజుల క్రితం అకాల మరణం చెందిన వెలిచాల మొగిలి,కుమారుడు వెలిచాల అనీల్ బొంపెల్లి గ్రామంలో పిల్లి రమేష్ గౌడ్ తల్లి పిల్లి రాజేశ్వరి గత కొన్ని రోజుల క్రితం మరణించగా, ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయణవేన స్వామి, గడిచర్ల రాజు, అభి,విరబోయన శంకర్, వెలిచాల తిరుపతి, అశోక్, భూషనవేన శ్రీనివాస్, రాజయ్య, తూండ్ల రాజయ్య, మంతెన లక్ష్మణ్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**



రాష్ట్రంలో మత్స్య కారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ మత్స్య కార వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీర్ల విజయ చందర్ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది క్షేత్రానికి దైవ దర్శనానికి మహానందికి వచ్చారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకొని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు హనుమంతరాయ శర్మ వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట పారిశ్రామికవేత్తలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు దింపడానికి ప్రజలు ఇబ్బందులు

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కు సంబంధించి ప్రజలు ఆధార్ కార్డు దిగడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ దగ్గర ఉదయం 5 గంటలకు ప్రజలు చలిలో వణుకుతూ లైన్లో నిలబడుతున్నారు. శుక్రవారం లైన్లో నిలబడలేని వృద్ధులు తమ చెప్పులు లైన్లో పెట్టారు .

## నేడు మహానందిలో పాలకమండలి సమావేశం

- ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం పాలకమండలి సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ట్రస్టు బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పాలక మండలి సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.

## నంది బాలోత్సవల్లో పాల్గొన్న క్రీస్తు జ్యోతి పాఠశాల విద్యార్థులు

**టీ మీడియా, డిసెంబర్ 29, మహానంది:**



నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో నిర్వహించిన నంది బాలోత్సవ ప్రథమ పిల్లల పండుగ పోటీలు గురు, శుక్రవారాలు అట్టహసంగా నిర్వహించారు. ఈ పోటీలలో మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాల విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందుకుగాను పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు నంది బాలోత్సవ ప్రథమ పిల్లల పండుగ అభినందన జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ షిధిన్ శామ్యూల్, ప్రిన్సిపల్ జీనా బాబు విద్యార్థులను అభినందించారు.


# బిసిల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో

- నారా లోకేష్

**టీ మీడియా, డిసెంబర్ 29, మంగళగిరి :**



రాష్ట్రంలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు జనవరి 4వ తేదీ నుంచి జయహెూ బిసి పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ%"% "జయహెూ బిసి కార్యక్రమ నిర్వహణపై తొలుత చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఒక వర్క్ షాపు ఏర్పాటు చేసుకుంటాం. జనవరి 4వ తేదీనుంచి పార్లమెంటు, అసెంబ్లీ మండలస్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తాం. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో ఒక భారీ సభ ఏర్పాటు చేసి బిసి సోదరులకు మ్యానిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించాం. యువగళం పాదయాత్రలో బిసి సోదరులు పడుతున్న ఇబ్బందులు నేను తెలుసుకున్నాను, నేను తిరగని మండలాల్లో కూడా జయహెూ బిసి ద్వారా సమస్యలు తెలుసుకోవాలని పార్టీ నిర్ణయం తీసుకుంది"ని అన్నారు. రాష్ట్రంలో అనేకమంది ఉద్యోగులు తమ డిమాండ్లపై రోడ్డెక్కుతున్నారన్నారు. అంగన్ వాడీ, విద్యుత్, ఎస్ఎస్ఎ, ఆరోగ్య శ్రీ ఉద్యోగులు%"% ఇలా ప్రతి ఒక్కరూ రోడ్డెక్కే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం దివాలా తీసిందని, డబ్బుల్లేవని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తమ ప్రభుత్వం వచ్చాక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక అనేకమంది బిసిలను అత్యంత అమానవీయంగా చంపేశారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ ను 10శాతం తగ్గించి, బిసిలకు చెందిన 8వేల ఎకరాల ఎసైన్డ్ భూములు కొట్టేశారని విమర్శించారు. కార్పొరేషన్లకు నిధుల్లేకుండా చేశారని పేర్కొన్నారు. ఓడిపోయే సీట్లన్నీ బిసిలకు ఇస్తున్నారని ఆరోపించారు. రొటీన్ గా ఇచ్చే పెన్షన్లు, అరకొర ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



## బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీనామా

**టీ మీడియా, డిసెంబర్ 29, విశాఖ :**

ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకోకముందే ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ శుక్రవారం వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన వైసీపీ అధినాయకత్వానికి లేఖ రాశారు. రెండు దశాబ్దాలుగా వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా ఉన్న ఆయన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఒడిపోయారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ సౌత్ నుంచి పోటీ చేయాలని భావించారు. తనకు టిక్కెట్ దక్కే పరిస్థితి లేకపోవడంతో ఆయన పార్టీ నుంచి బయటకు వచ్చారు. విశాఖ సౌత్ ఇంఛార్జి ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సుధాకర్ చివరకు వైసీపీని వదిలిపెట్టారు.

## న్యాయవాదులపై దాడులు అమానుషం

- న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి
- న్యాయవాది జనుమల కిషోర్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29, పెబ్బేరు:**



న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ న్యాయవాదులకు రక్షణ కొరకై న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు, న్యాయవాది జనపల కిషోర్ రెడ్డి అన్నారు. రోజురోజుకు న్యాయవాదులపై దాడులు ఎక్కువ అవుతున్నాయని, ఇందుకు మహబూబ్ నగర్ లో అడ్వకేట్ లక్ష్మారెడ్డిపై జరిగిన దాడి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. దోషులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి స్థితిగతులు ఎరిగి న్యాయం కోసం పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. సమాజంలో న్యాయవాదులు పోషించే పాత్ర చాలా కీలకమైనదని, అలాంటి న్యాయవాదులపై దాడులు చేయడం సరికాదన్నారు. న్యాయవాదులంతా ఐక్యంగా ఉండి ఇలాంటి దాడులకు పాల్పడిన వారి తరఫున అడ్వకేట్లు ఎవరు వాదించవద్దని సాటి న్యాయవాదులను కోరారు. దాడులకు గురైన న్యాయవాదుల కుటుంబాలకు న్యాయవాదుల సంఘం రక్షణగా ఉండాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని, గౌరవ ముఖ్యమంత్రి వెంటనే స్పందించి న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయుటకై సానుకూలంగా అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాలని న్యాయవాది జి. కిషోర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

- మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**టీ మీడియా, డిసెంబర్ 29, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపాలిటీ లోని 30వ వార్డు ఐజయ్య కాలనీ ప్రైమరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన కాంటర్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ ప్రజలతో వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలందరికి ఆరు గ్యారంటీ ల లోని అన్ని పథకాలు వర్తిపాచ్చాయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేయారు. నూతన రేషన్ కార్డు జారీ గురించి ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యార్వంటీల గురించి స్పష్టమైన అవగానా కాల్పుంచాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు గోపిగౌడ్, కొండా శ్రీనివాస్ గౌడ్, అర్పి రాజ్యలక్ష్మి, వార్డ్ ఇంచార్జి ఆఫీసర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం

- ప్రజాపాలనలో పేదలందరికి సంక్షేమ పథకాలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 29, పెద్దపల్లి :**



పెద్దపెల్లి జిల్లా,ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామం, సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో మరియు కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు 6 గ్యారంటీల హామీల అమలు పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం అని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే మా లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంపు, మరియు మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం రెండు హామీలను నెరవేర్చాం అని అలాగే అధికారులంతా ఇది మా ప్రభుత్వం పేదల ప్రభుత్వమనే ఆలోచనతో పనిచేయాలని తెలిపారు. అలాగే రేషన్ కార్డు లేని వారు అభయహస్తం గ్యారంటీ, దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు దరఖాస్తు పత్రాన్ని జత చేసి స్థానికంగా ఉన్న ప్రభుత్వ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. ప్రజా పాలనకి వచ్చే ప్రజలకి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న నీరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు,అందించేలా కృషి చేస్తానని అలాగే పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అద్భుతంగా అభివృద్ధి కి, అలాగే రాజకీయాలు పక్కన పెట్టి ప్రజా సేవకులుగా మారడానికి, నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అరుణ్, స్థానిక జడ్పీటీసీలు,ఎంపీపీలు సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆరు గ్యారెంటీల అమలు

- కె.ఆదిశేషు, మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, డిసెంబర్ 29, పెబ్బేరు :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ రెండవ రోజుకు చేరుకుంది. ప్రతిష్టాత్మకంగా దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ కె.ఆదిశేషు మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులకు పెబ్బేరు పట్టణంలో మొత్తం 12కౌంటర్లను ఏర్పాటుచేసి ఒక్కో కౌంటర్ కు 5 మందిని చొప్పున సిబ్బందిని కేటాయించి మొత్తం 60 మంది సిబ్బందితో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. మొదటి రోజైన గురువారం 926 దరఖాస్తులు రాగా రెండవ రోజు శుక్రవారం 990, ఇతర దరఖాస్తులు 85 వచ్చినట్లు కమిషనర్ ఆదిశేషు తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులు సెలవు దినాలు మినహా ఆరవ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తులు ఫారంలు దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తనదృష్టికి వచ్చిందని, పట్టణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని, అందరికి సరిపడా అప్లికేషన్ ఫారాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎవరు దిగ్భ్రాంతి చెందాల్సిన అవసరం లేదని సూచించారు. జిరాక్స్ షాపులలో దరఖాస్తు ఫారాలు కొనుగోలు చేయవద్దని పట్టణ ప్రజలకు సూచించారు.

## ఎస్ఆర్ఎస్పి కాల్వ మరమ్మతులకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**టీ మీడియా, డిసెంబర్ 29, పెద్దపల్లి బ్యూరో :**



కాల్వశ్రీరాంపూర్ ఎస్సారెస్పీ కాలువ మరమ్మతులకు ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక దృష్టి సారించినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. మండలంలోని ఇదిలాపూర్ గ్రామము నుంచి పెద్దపల్లి మండలం గుర్రం పల్లె వరకు ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి డి 83 22 ఆర్ ఉపకాల్వ మరమ్మతులు చేయించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే విజయరమణారావు సంబంధిత అధికారులను కాల్వ పరిశీలించాలని ఆదేశించడంతో డి 22 ఆర్ కాలువను సంబంధిత ఎస్సారెస్పీ అధికారులతో పరిశీలించామని సారయ్య గౌడ్ తెలిపారు. కాలువ నీరు రైతులకు అందించేందుకు సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల ప్రతిపాదనలను సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన కాల్వ పనులు చేపట్టి గుర్రం పల్లె నుంచి ఇదిలాపూర్ వరకు ఎస్ఆర్ఎస్పీ కాలువ నీరు అందించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు అన్నారు. కాల్వ మరమ్మతులు చేపట్టి కిందిస్థాయి లో ఉన్న ఇదిలాపూర్ వరకు సాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు సంపత్, సురేందర్, గణేష్, తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి ఖలీముద్దీన్, మాజీ సర్పంచ్ అల్లముల రాజన్న అరికటి సదయ్యతో పాటు పాలువురు రైతులు ఉన్నారు



## పోటీ ప్రపంచంలో పోటీ పడేలా చదవాలి

- విద్యార్థులు అవగాహన కల్పించిన లయన్ గంప నాగేశ్వర్రావ్

**టీ మీడియా, డిసెంబర్ 29, జవహర్ నగర్ :**

పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడేలా చదవాలని, నైపుణ్యంతో ముందడుగు వేస్తేనే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని లయన్ గంప నాగేశ్వర్రావ్ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ క్రాంతికీన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న సైనిక్, నవోదయ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ఎలాంటి మెలకుల పాటించాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్ గంప నాగేశ్వర్రావ్, క్రాంతి కీన్ అకాడమీ ప్రెసిడెంట్, హైదరాబాద్ 320 హెచ్ లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ మనోహర్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్ గంప నాగేశ్వర్రావు మాట్లాడుతూ మనిషిలో దాగి ఉన్న గొప్ప మనస్సుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను విద్యార్థులు ఏకాగ్రతతో అర్థం చేసుకొసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగితే అపజయం అడ్డురాదని, విజయ పతకంతో ముందుకు సాగిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉత్తేజపరిచే అంశాలను వివరించారు. హైదరాబాద్ 320 హెచ్ లయన్స్ క్లబ్ గవర్నర్ గా నూతనంగా ఎన్నికైన ఎన్ మనోహర్రెడ్డిని క్రాంతి కీన్ అకాడమీ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్రావ్, క్రాంతికీన్ డైరెక్టర్ లావణ్య, ప్రిన్సిపల్ కల్యాణి, కౌన్సిలర్ అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ ప్రజల పార్టీ

- కాంగ్రెస్ నాయకులు పి.శివసాయి

**టీ మీడియా, డిసెంబర్ 29, పెబ్బేరు**

: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన వ్యవహరిస్తుందని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు పి శివసాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజలకు ఇప్పుడు ఏ కష్టం వచ్చినా తనకు చేతనైన సహాయం అందించేందుకు తను అందుబాటులో ఉంటానని పట్టణ కాంగ్రెస్ నాయకులు పి.శివసాయి అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు శ్రీకారం చుట్టిందని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో ముందుకు వచ్చిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తులు క్షుణ్ణంగా చదివి సంబంధిత కౌంటర్లో అధికారులకు సమర్పించాలని ప్రజలను కోరారు.